స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 176 * హైదరాబాదు 4—7—1963 గురువారము * 4 పేజీలు 7 నయాపైసలు

STATE ... ANDHRA PRADESH HYD

101809

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
3 నెలలకు	,, 7-00
విడికాసి	7 నయాపైసలు
ఆదివారం సంచిక	10 ,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

న్యూ సిలబస్ ఇంగ్లీష్ రీడర్స్ బుక్ నం. 1
మూడవ తరగతి .... వెల: రు. 0-75
రచయిత: శ్రీ ఎస్. ఉదయలింగరావు, బి. ఏ. ఎల్. టి.
ఎడిటర్: శ్రీ సి. ఎ. మాస్, ఎం. ఏ.
ఈ పుస్తకము పూర్తి సిలబస్‌తో ప్రచురించబడినది.
బుక్ నం. 2 (నాల్గవ తరగతి) త్వరలో వెలువడుచున్నది.
దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్స్
పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్
సికింద్రాబాద్ — హైద్రాబాద్ — వరంగల్లు

జాధవ్ జాబితా ఆమోద యోగ్యం కాదు

అధిష్ఠాన వర్గానికి ఆక్షేపణ తెల్పుతామని ఎ. పి. సి. సి. అధ్యక్షుని ప్రకటన

హైద్రాబాద్, జులై 3

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాధవ్ ప్రకటించిన జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితా తమకు ఆమోదయోగ్యం కాదనీ, ఈ జాబితాకు వ్యతిరేకంగా అధిష్ఠానవర్గానికి ఆక్షేపణ తెలుపగలమనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితా అందిన వెంటనే తాను జాధవ్‌కు తక్షణమే ఒక లేఖ వ్రాశాననీ, అందులో ఈ డి. ఆర్. ఓ. ల నియామకం సాంప్రదాయానుసారం, నిబంధనల ప్రకారం జరుగలేదని పేర్కొన్నట్లు శ్రీ బ్రహ్మయ్య తెల్పారు.

డి. ఆర్. ఓ. ల నియమించేటప్పుడు, జిల్లా కాంగ్రెస్ సంఘాలు చేసిన సిఫారసులకు జాధవ్ తగుప్రాధాన్యం ఇవ్వలేదన్నారు.

శ్రీ జాధవ్ ప్రకారం శ్రీ కాకుళం కడప, నల్లగొండ, డి. ఆర్. ఓ. ల పేర్లు ఏకగ్రీవంగా ఇవ్వబడినవి కనుక అట్టి పేర్లను తాను ఆమోదించానని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

ఏ. పి. సి. సి. కార్యవర్గం నియమించిన త్రిసభ్య ఉపసంఘంతో శ్రీ జాధవ్ సంప్రదించలేదని ఆయన అన్నారు.

వ్యక్తులతో విచ్చాపాటి జరిపి తే సంవిదిపులు జరిపినట్టు కాదని శ్రీ బ్రహ్మయ్య తెలిపారు.

రాష్ట్రంలో ప్రశాంతంగా నిర్వహింపబడేందుకుగాను సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పడానికి శ్రీ జాధవ్ ఎట్టి ప్రయత్నం చేయలేదని ఎ.పి.సి.సి. అధ్యక్షుడు ఆరోపించారు.

మొదట్నుంచీకూడా శ్రీ జాధవ్ తగు వాతావరణాన్ని సృష్టించలేదనీ, ఆయన వేర్వేరు ప్రాంతాలలో చేసిన ఉపన్యాసాలే అందుకు తార్కాణమనీ ఆయన అన్నారు.

శ్రీ జాధవ్ ఆధ్వర్యాన ఎన్నికలు సక్రమంగా నిష్పాక్షికంగా జరుగగలవని విశ్వసించేవారిలో తాను ఒక్కడనని శ్రీ బ్రహ్మయ్య చెప్పాడు.

డి. ఆర్. ఓ. ల నియామకానికి సంబంధించి శ్రీ జాధవ్‌కు తాను ప్రత్యామ్నాయ సూచనలు చేశానని అయితే అవి ఆయనకు ఆమోదయోగ్యం కాలేదనీ ఆయన అన్నారు.

జాధవ్ వివరణ

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘము ఎన్నికలు జరపడానికిగాను జిల్లా రిటర్నింగ్ అధికారుల జాబితా ప్రకటించవలసిన బాధ్యత తనపై ఉందని ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి శ్రీ జాధవ్ నిన్న పునరుద్ఘాటించారు.

డి.ఆర్.ఓ.ల నియామకాన్ని తాను సమర్థించుకుంటానని జులై 7లోగా ఇక్కడ ఉంటారనీ, జులై 10 వరకు ఆయా ప్రాంతాలకు వారు నియుక్తులవుతారనీ, తమకు అప్పగించిన పని ప్రారంభిస్తారని ఆయన అన్నారు.

డి.ఆర్.ఓ.ల అర్హతలన్నీ నిరాయించవలసింది ఎ. ఐ. సి. సి. ఎ. పి. సి. సి. లనీ, అది న్యాయసమ్మతమని శ్రీ జాధవ్ చెప్పారు.

డి.ఆర్.ఓ.లకు అన్ని పార్టీలు సమర్పించి, తమ పేరు తాలలో నిష్పక్షపాతాలను వారి నిర్ణయించవలసి దిగా తాను జిల్లా కాంగ్రెస్ సంఘాలకు ఈవరకే ఉత్తరాలు వ్రాశానని ఆయన అన్నారు.

డి.ఆర్.ఓ.లను ప్రతిపాదించి డి.ఆర్.ఓ.లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిస్తారనిచెప్పారు.

పి.ఆర్.ఓ.గా సంస్థాగతమైన ఎన్నికలు నిర్వహించవలసిదిగా కాంగ్రెస్ కార్యవర్గ సంఘం తనను నియమించిందనీ, ఏ.ఐ.సి.సి. తన పనిని ఆపవలసిందిగా ఆదేశించేవరకు కేటాయించిన పనిని కొనసాగిస్తానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌వాదుల మధ్యగల విభేదాలు వ్యక్తిగతమైనవి. కావనీ, అవి అంతటా ఉండేవేనని జాధవ్ చెప్పారు. అయితే అట్టి వివాదాలు ఇంకాకొనసాగడం రాష్ట్రానికి, ప్రజాస్వామ్యానికి క్షేమకరం కాదని ఆయన అన్నారు.

ప్రస్తుతం పి. పి. సి. సి. మరోవ్యక్తిని పి. ఆర్. ఓ. గా నియమించడం సమర్థనీయం కాదనీ తనకు అప్పగించిన పనిని పూర్తి చేయవలసి ఉందనీ జాధవ్ అన్నారు. రాజ్యాంగ సంబంధమైన చిక్కులను ఏ. ఐ. సి. సి. పరిష్కరించవలసి ఉంటుందన్నారు.

శ్రీ బ్రహ్మయ్య, డా॥ చెన్నారెడ్డి ఢిల్లీకి పయనం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ నాతి రాష్ట్రపతి ప్రధాని కాబినెట్ మంత్రి డా॥ ఎం చెన్నారెడ్డితో సహా విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంస్థాగత ఎన్నికల వ్యవహారంలో కాంగ్రెసు హైకమాండు నుండి అత్యవసరపు పిలుపు వచ్చినందున ఈ ప్రయాణం జరిగినట్లు తెలుస్తున్నది.

శ్రీ బ్రహ్మయ్య డా॥ చెన్నారెడ్డి తిరిగి 6 వ తేదీన హైద్రాబాద్ చేరారు. (ఏ. ఎన్. ఎస్)

కమ్యూనిస్టుల మోసపు పలలో పడరాదు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి సలహా

షోలాపూర్, జులై 3

ప్రజా రక్షకులుగా నమ్మించడానికి ప్రయత్నించుతూ మోసపు నినాదాల చేత కమ్యూనిస్టుల ప్రజలు నమ్మరాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డి ఇక్కడ సలహా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇక్కడ వివేకానంద ఆస్పత్రికి నిన్న శంకుస్థాపన చేశారు.

షోలాపూరు మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ ఇ. టి. మానే అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ సంజీవ రెడ్డి దేశ ఐక్యతను పరిపోషించవలసినదిగా ప్రజల కోరారు.

పాలెం నదిపై బ్రిడ్జి నిర్మాణావశ్యకత

రాష్ట్ర ముఖ్యమంత్రికి బొంబాయి ఆంధ్రుల తరఫున మెమొరాండం సమర్పణ

హైద్రాబాదు, జులై 3

నిజామాబాదు జిల్లాలోని పాలెం నదిపై వంతెన నిర్మించి రాకపోకలకు సౌకర్యాలను కల్పించవలసిందని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి బొంబాయిలో నివసిస్తున్న ఆంధ్రుల తరఫున యిటీవల ఒక మెమొరాండం సమర్పించబడినది.

బొంబాయిలో లక్షాయాభయివేల మంది ఆంధ్రులు నివసిస్తున్నారని, వారు మిల్లులలోను తదితర కర్మాగారాలలోను ఉద్యోగాలను చేసుకొంటున్నారని మెమొరాండంలో తెలుపబడినది. వారు నిజామాబాదుజిల్లాలోని తమ స్వగ్రామాలకు సెలవులలో రావటముకద్దుపని, సెలవులలో స్వగ్రామాలకు గడపాలన్న కోరికతో వస్తే వీరు, మార్గమధ్యలో వున్న పాలెము నదిపై వంతెన అనేది లేకపోవడం తమ గమ్యస్థానాలకు చేరటానికి యిబ్బందులకు అనేక సమస్యలకు గురికావటము సంభవిస్తున్నదని మెమొరాండములో పేర్కొనబడినది. ముఖ్యమంత్రికి సమర్పించబడ్డ యీ మెమొరాండముపై సంతకం చేసినవారి పేర్లు యిలా: శ్రీయుతులు డి. బి. రాయ్ పెల్లి, అంకం మల్లేశ్వర్, రేగుల రాజారాం, చాప గంగారాం, గాజెం గంగారాం. (ఎ- ఎన్. ఎస్.)

జూదపు గృహాలపై పోలీసు దాడులు

5 గురు అరెస్టు రూ 141లు పోలీసులకు పట్టుబడి

హైద్రాబాదు, జులై 3

యాకుత్‌పురా ప్రాంతపు పోలీసు యిన్స్పెక్టరు శ్రీ ఎం.ఎస్.నాయుడు పోలీసు అధికారులు సిబ్బంది యీ నెల 1వ తేదీ రాత్రి నగరంలో పెక్కు ప్రాంతాలందు దాడులు జరిపి, జూదమాడుతున్న 5 గురిని అరెస్టు చేసి జూదమునకు పురుమోగించ నిర్దేశించబడ్డ రూ 141ల మొత్తమును స్వాధీనము చేసుకొన్నారు చార్మినార్ డివిజన్‌కు చెందిన ఎ. సి. పి. శ్రీ జనార్దన్ నాయకత్వాన యీ దాడులు జరిగాయి.

జహీరాబాదులో కలరా వ్యాధినోకి 5 గురి మృతి

హైద్రాబాద్, జులై 3

జహీరాబాదులో కలరా వ్యాధి సోకింది. జూన్ 29 నుండి జులై 1 మధ్యకాలంలో ఐదుగురు చనిపోయినట్లు తెలుస్తున్నది. మరో 15 మందిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

జహీరాబాదు పురపాలకాధికారులు తగుచర్యలు గైకొన్నారు. పరిశుభ్రతను నెలకొల్పవలసిందిగా నగరంలోని హోటళ్ళను, రెస్టోరెంట్లను ఆదేశించారు.

తారాపూర్వాలా పరువు నష్టం కేసు విచారణ

కెప్టెన్ సిడ్నీ కాటన్ వ్యవహారాలపై ప్రశ్నలు

హైద్రాబాద్, జులై 3

ఆంధ్రా హైకోర్టు ఎడిటర్ శ్రీ వైద్యుల రమణరావుపై నిజాం ఆర్థిక సలహాదారు శ్రీ సి.వి. తారాపూర్‌వాలా పెట్టిన పరువు నష్టం కేసు విచారణ నగర 6వ మేజస్ట్రేట్ కోర్టులో నిన్న జరిగింది. కేసు విచారణ జరిగే సమయంలో రజాకార్ల కాలములో ఆయుధాల దిగుమతికి తోడ్పడ్డ కెప్టెన్ సిడ్నీ కాటన్ వ్యవహారాలు ప్రస్తావించబడినవి. రజాకార్ల కాలంలో కెప్టెన్ కాటన్ నిర్వహించిన పాత్రను గురించి యీ కేసులో డిఫెన్సు న్యాయవాది అడిగిన ప్రశ్నలకు ఖాన్ బహదూర్ సి.వి. తారాపూర్వాలా వ్యక్తిగతంగా తమకేమీ తెలియదని జవాబు చెప్పారు. తనకు తెలిసినంతవరకు, కెప్టెన్ సిడ్నీ కాటన్ ద్వారా ఆయుధాలను దిగుమతి చేసుకొనుటకయి స్టేట్ బ్యాంకు నుంచి పెద్దమొత్తాలను డా॥ చేసివినియోగించారన్న ఆరోపణ నిజం కాదన్నారాయనకు కేసులో ఫిర్యాదిఅయిన ఖాన్ బహదూర్ సి. వి. తారాపూర్వాలాను డిఫెన్స్ న్యాయవాది ప్రశ్నపరీక్షచేయుటకు సుమారు మూడున్నర గంటలు పట్టింది. క్రాస్ పరీక్షలో అడిగిన మరో ప్రశ్నకు శ్రీ తారాపూర్వాలా జవాబు చెబుతూ పోలీస్ చర్యఅన తరం తాము ముషీరాబాద్ జైలులో నిర్బంధించబడ్డారనిఅప్పటి రాష్ట్రమంత్రులతోపాటు తమను కూడ గృహనిర్బంధంలోపుంచటం జరిగిందని, 20 రోజుల తరువాత సైనిక ప్రభుత్వం తమను విడుదల చేసిందని అరెస్టుకు ముందు హైదరాబాదు స్టేట్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజరుగా వ్యవహరించామన్నారు. ఇప్పటి వరకు నిజాం ధర్మనిధి సంస్థ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నామని కార్యదర్శిగా తాము నిర్వహిస్తున్న అధికార బాధ్యతలను శ్రీ తారాపూర్వాలా వివరించారు.

భాక్రాడామ్ కుడిఒడ్డున నిర్మించేవిద్యుత్ కేంద్రం

యంత్రసామగ్రి సరఫరాకు రష్యా అంగీకారం

న్యూఢిల్లీ, జులై 3

భాక్రాడామ్ కుడిఒడ్డున నిర్మించే 480 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి యంత్రసామగ్రిని సరఫరా చేయుటకు రష్యా అంగీకరించింది.

ఈ సంబంధంగా ఒప్పందంపై సంతకాలు చేయబడినవి.

ధరల పెరుగుదల నిరోధానికి సహకారసంఘాలే శరణ్యం: నందా

న్యూఢిల్లీ, జులై 3

దేశంలో ధరల పెరుగుదలను నిరోధించాలంటే కొనుగోలుదార్ల సహకార సంఘాలు, టోకు వ్యాపార సహకార సంఘాలు తప్ప గత్యంతరంలేదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు కేంద్ర ప్లానింగ్ మంత్రిఅగు శ్రీ గుల్జారీలాల్ నందా నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

సాధారణ వ్యాపార రంగములో ప్రభుత్వ జోక్యం కూడదన్న ఫిర్యాదులు ఉన్నప్పటికీ ధరల పెరుగుదల సమస్యజాతి ఎదుర్కోవలసిన ధాలెంజ్ కావున ఒక విధమైన సాంఘిక బాధ్యతతో కూడిన వ్యవహారంకావున పట్టణ ప్రాంతాల్లో సహకార సంఘాలు, గ్రామ ప్రాంతాల్లో చవుకధరల దుకాణాలు ఏర్పాటుచేయడమే మార్గాంతరమని శ్రీ గుల్జారీలాల్ నందా పేర్కొన్నారు.

కేంద్రం అమలుపరుస్తున్న పథకము క్రింద 959 కొనుగోలుదార్ల సహకార సంఘాలు, 89 టోకు వ్యాపార సహకార సంఘాలు, 51000 చవుక ధరల దుకాణాలు ఏర్పడినట్లాయన చెప్పారు.

దేశంలో టోకు ధరల పెరుగుదల పరిస్థితి సమీక్షిస్తూ శ్రీ నందా గత 15 మాసాలుగా గమనిస్తే ధరలు 8 శాతంకుపైగా పెరిగినట్లు తెలియగలదన్నారు. ఇందులో 7 శాతం పెరుగుదల కేవలం ఆహార పదార్థాలకు చెందినదేనన్నారు కూడా.

కంట్రోళ్ళు ఏర్పాటు చేయరాదా అన్న ప్రశ్నకాయన జవాబిస్తూ తెంకుపైపులూపడుతున్న కత్తివంటి కంట్రోళ్ల పద్ధతి అన్నారు. కంట్రోళ్లు లేకుంటే ధరలు పెరుగుతాయి. కంట్రోళ్ళుపెట్టితే రకరకాల చెడుతడవడులు ప్రారంభమై కంట్రోళ్ళు సరిగా అమలు జరుగడం లేదనే ఆందోళన మొదలవుతుంది అన్నారు.

అనీతిపరులైన వ్యాపారస్తులపట్ల భారత రక్షణ నిబంధనల్ని అనువర్తింపజేయాలని ఒక విలేఖరి సూచించగా తానూ అలాగే భావిస్తున్నానని శ్రీ నందా అన్నారు.

తుంగభద్రరిజర్వాయర్ ప్రాంతంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి

మంగ్లూర్, జులై 3

బళ్లారి జిల్లాలోని తుంగభద్ర రిజర్వాయర్ ప్రాంతంలోఏటా 25వ దలటన్నుల చేపల ఉత్పత్తిచేసే పథకాన్ని రూపొందించడం జరిగింది. ఈ పథకం ఆంధ్ర మైసూరు రాష్ట్రాలసమష్టి ఆధ్వర్యంలో అమలుపరచబడుతుంది.

మూడవ ప్రణాళిక తము వరకు ఐదుదశలలో ఈ స్కీము అమలుపరచబడుతుందని తుంగభద్రమత్స్యపరిశ్రమ బోర్డు కార్యదర్శి జి.ఎన్. పాఠక్ తెలిపారు. ఈ పథకం క్రింద ఉత్పత్తయ్యే చేపల అమ్మకానికై బోర్డు ఒక సహకార సంఘాన్ని ఏర్పరుస్తుంది. ప్రతి సంవత్సరం కలకత్తానుండి బోర్డుకు 25 వేల విలువగల చేపలదిగుమతి చేసుకొంటున్నది.

ఆచార్య వినోబాభావేకు అస్వస్థత

కలకత్తా, జులై 3

సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావేకు జ్వరం కాస్తున్నట్లు వర్తమానం అందింది. ప్రస్తుత ఆయన పశ్చిమ బెంగాల్ జిల్లా ఉలుబేరియా అనుచోట పాదయాత్ర శిబిరంలో ఉన్నారు.

కలకత్తాలోని యిద్దరు స్పెషలిస్టులు ఆయనను పరీక్షించి మందులు వాడాలిందిగా సూచించారు. పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి కూడా నేటి ఉదయం ఆచార్యభావేను పరామర్శించారు. ఇప్పుడు కలకత్తాలో ఉన్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ కూడా ఆచార్య భావేను కలిసి కలకత్తాకువచ్చి చికిత్స పొందాలిందిగా సూచించారు.

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైద్రాబాదు, జులై 3

రాష్ట్ర మంత్రి మండలి సమావేశం యీ నెల 7న జరుగుతుంది.

ఒరిస్సా ఉప ముఖ్యమంత్రిపై ఆరోపణలు

విచారణకు ప్రతిపక్షనాయకునికి అధికారం

భువనేశ్వర్, జులై 3

ఒరిస్సా ఏజంట్స్ అను వ్యాపారసంస్థతో ఒరిస్సా ఉపముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిశ్రాకు సంబంధముందనీ ఆ సంబంధంతో ఆ సంస్థ 1959 నుండి 62 వరకు అత్యధిక లాభాలార్జించిందనీ వచ్చిన ఇటీవలి ఆరోపణలను విచారించేందుకు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ ప్రతిపక్ష నాయకుడు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడగు శ్రీ ఆర్.ఎన్. సింగ్ దేవ్‌ను కోరారు. శ్రీ సింగ్ దేవ్ ఆమోదించారు.

జోర్డాన్-ఇండియా వాణిజ్య ఒప్పందం

అమ్మాన్, జులై 3

జోర్డాన్-ఇండియాలమధ్య ఒక వాణిజ్య ఒప్పందం ఖరారయింది.

ఈ ఒప్పందం ప్రకారం లక్షన్నరటన్నుల ఫాస్ఫేటును జోర్డాన్‌నుండి ఇండియా దిగుమతి చేసుకొని తేయాకు జనపనార, పారిశ్రామిక యంత్రాలు జోర్డాన్‌కు పంపుతుంది.

ఇటీవలగా జోర్డాన్ వాణిజ్య ప్రతినిధిబృందం ఢిల్లీకి చేరిన సందర్భంగా ఈ ఒప్పందం కుదిరింది. జోర్డాన్ ప్రతినిధి వర్గం ఢిల్లీనుండి జపాన్ వెళ్లారు.

అలవాటు నేరస్తుల జన్మఖైదు

ఘానాలో బిల్లు తయ్యారీ

అక్రా, జులై 3

నేరమే వృత్తిగా స్వీకరించి అలవాటు నేరస్తులుగా తయారైనవారికి మూడోసారి శిక్షపడిన తర్వాత మళ్ళీ నేరం చేసినట్లయితే జన్మఖైదు విధించడానికి అనువుగా ఘానా ప్రభుత్వం ఒక బిల్లును తేబోతున్నది.

టికర్ పారాడామ్ గానియా బ్యారేజి ప్రాజెక్టు

ఒరిస్సాఅభివృద్ధికి తోడ్పడుతాయని గవర్నర్ ఖోస్లాప్రకటన

కటక్, జులై 3

తాము ప్రతిపాదించిన టికర్ పారాడామ్ మరియు గానియా బ్యారేజి ప్రాజెక్టు నిర్మించబడిన ఇప్పటిభాగా ప్రాజెక్టు నీటిపారుదల శక్తి రెండింతలు పెరగడమేకాక భాక్రానంగల్ వ్యవస్థ ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తికి నాల్గురెట్లు విద్యుత్తు ఉత్పత్తి అవగలదని ఒరిస్సా గవర్నర్ డా॥ ఖోస్లా తెలిపారు.

డా॥ ఖోస్లా హీరాకుడ్ కంట్రోల్ బోర్డు అధ్యక్షులు గూడా. డా॥ ఖోస్లా ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులకు రు. 250 కోట్ల ఖర్చవుతుంది. వీని నిర్మాణానికి పదేండ్లుపడుతుంది. వీనిని కలుపుకొని ఒరిస్సారాష్ట్రంలోని మొత్తం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు 9 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి. 8 మిలియన్ ఎకరాలకన్నాఅధికంగా భూమిని సేద్యం చేస్తాయి.

నాల్గో ప్రణాళిక విద్యుదవసరాలకు ముందు జాగ్రత్తలు

మద్రాసు, జులై 3

నాల్గవ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలకు అవసరమయ్యే విద్యుచ్ఛక్తి అవసరాలు అంచనా కట్టి ఆ అవసరాలు తీర్చేందుకు ముందుగానే చర్యలు తీసుకోబడుతున్నట్లు కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నేడు తెలిపారు.

గుజరాత్‌లో 200 మెగావాట్ థర్మల్ విద్యుత్కేంద్రం స్థాపనకు స్థలాన్ని నిర్ణయించడం ముందుచర్యల్లో ఒకటని ఆయన ప్రస్తావించారు. యీ విద్యుత్ కేంద్ర వల్ల నాల్గో ప్రణాళిక రెండో యేడాది అంతానికి 17 మిలియన్ కిలోవాట్ల విద్యుదుత్పత్తి అధిక్యం సాధించబడుతుందని శ్రీ అలగేశన్ చెప్పారు. మిగిలిన 2 మిలియన్ కిలోవాట్ల విద్యుత్తును సైవేలిలోని రెండు 110 మెగావాట్ల యూనిట్ల ద్వారా ఉత్పత్తి చేయవచ్చునని కూడా ఆయన వివరించారు.

అపరిష్కృత కేసుల పరిష్కారం

న్యాయమూర్తులకు కేంద్ర హోం మంత్రి విజ్ఞప్తి

నైనిటాల్, జులై 3

గత అనేక సంవత్సరాలుగా పేరుకుపోతున్న అపరిష్కృతమైన కేసులను పరిష్కరించేందుకు క్రమబద్ధమైన పద్ధతులను రూపొందించవలసిందిగా కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ న్యాయ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన వైవిధ్యంగా అన్నారు.

ఈ పద్ధతులను రూపొందించడంవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగగలవనీ, వారి సమయం, డబ్బు పొదుపు కాగలవని ఆయన అన్నారు.

తర్జుమాలో డిప్లొమా కోర్సు

రచయితల శిబిరంలో పాఠ్య ప్రణాళిక నిర్ణయం

హైద్రాబాదు, జులై 3

హైదరాబాదులో జరిగిన రచయితల శిబిరం తాలూకు ఒక సంఘం, విశ్వవిద్యాలయాలు అనుసరించవలసిన గానుపట్టభద్రులైనతర్వాత ఒకసంస్థ రంతర్జుమా విషయంలో శిక్షణఇవ్వటానికి సంబంధించిన డిప్లొమా కోర్సుకు పాఠ్య ప్రణాళికను నిర్ణయించింది. శ్రీమతి లీలారే నాయకత్వం ప్రసంగించింది జరిగింది. దేశంలో భావైక్యతను సాధించటంలో చిక్కులు యెదురౌతుండట వల్లా, విజ్ఞాన శాస్త్రం, టెక్నాలజీవంటి ఆధునిక పాఠ్యాంశాలలోను, సారస్వతం, యితర అంశాలను గూర్చి పుస్తకాలను శాస్త్రీయ పద్ధతిని తర్జుమా చేయవలసిన అవసరం గూడా గుర్తించారు.

కేంద్ర వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ యేర్పాటుచేసిన ఈ శిబిరం రెండు వారాలపాటు జరిగి నిన్ననే పూర్తయింది. హైదరాబాదులో సంస్కృత, ఇంగ్లీషు, సింధీతోసహా మొత్తం 14 భాషల తాలూకువారు ఈ శిబిరంలో పాల్గొన్నారు. సాహిత్య అకాడమీ, దక్షిణాది భాషల బుక్ ట్రస్టు, భారత దేశంలోని ప్రచురణ కర్తలు, పుస్తక విక్రయదారుల సంఘాల సమాఖ్య- వీటి తాలూకు సభ్యులుగూడా ఈ శిబిరంలో పాల్గొన్నారు ప్రధానకర్తల కాపీరైట్ హక్కు, గ్రంథకర్తల సహకార సంఘాలు మొదలైన విషయాల పైన గూడా ఈ శిబిరంలో చర్చ జరిగింది. ప్రచురణ కర్తలు, పుస్తక విక్రయదారుల సంఘాల సమాఖ్య ప్రతినిధి శ్రీ జి. డి. స్థలేకర్, ప్రచురణ కర్తలతో రచయితల సంబంధాలను గురించి వ్యాసం చదివారు.

సహకార ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధి

న్యూఢిల్లీ, జులై 3

దేశంలో పంచదార ఫ్యాక్టరీలు గాకుండా యితర సహకార ప్రాసెసింగ్ యూనిట్లు రెట్టింపునకు పైగా పెరిగాయి. 1960-61 లో యివి 2305 వుండగా 1961-62 లో 5402 కు పెరిగాయి. వీటి సభ్యత్వం గూడా నూటికినూరుపాళ్ళు పెరిగింది. సుమారు 1,57,000 నుంచి దాదాపు 3, 17, 000 కు పెరిగింది.

వీటి వాటాధనం, నిర్వహణ పెట్టుబడి బాగా పెరిగిందనీ, 1960-61 లో యివి వరుసగా రూ. 2.49 కోట్లు, రూ. 6.6 కోట్లుండగా 1961-62కు రూ. 3.21 కోట్లు, రూ. 8.5 కోట్లకు పెరిగాయనీ, కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వ శాఖకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

మొత్తం ప్రాసెసింగ్ యూనిట్లలో 46 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లోనే వున్నాయి. అస్సాం, బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో సహకార సంఘాలు ఈ ప్రాసెసింగ్ కార్యకలాపాలను అధికంగా నిర్వహిస్తున్నాయి.

ప్రతిమనుషికి జలను యేరటము, ధాన్యానికి పొట్టు తీయటం, నూనె పిండటం మొదలైన రంగాలలోసహకార కృషిభాగా సాగుతున్నది. 1961-62 అంతానికిపనిచేస్తున్న మొత్తంసహకార ప్రాసెసింగ్ యూనిట్లలోసుమారు9440 సంఘాలు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.

1961-62 లో ఈ ప్రాసెసింగ్ యూనిట్లు రూ. 18.37 కోట్లు విలువచేసే వస్తువులను నిర్మించాయి. క్రిందటి సంవత్సరకన్న యిది సుమారు రూ. 6.54 కోట్లు అధికం.

డా॥ స్టీఫెన్ వార్డు కేసు విచారణ

లండన్ సెంట్రల్ క్రిమినల్ కోర్టుకు మార్పు

లండన్ జులై 3

ప్రొఫూమో ప్రణయోదంతము ద్వారా కోర్టుకెక్కిన డా॥ స్టీఫెన్ వార్డు లండన్‌లోని ఓల్డ్‌బెయిలీ సెంట్రల్ క్రిమినల్ కోర్టులో విచారించబడాలని నేడుతీర్పుఇవ్వబడింది. దిగువ కోర్టులో రెండుసార్లు నిరాకరింపబడిన బెయిలు నేడాతనికి మంజూరయింది.

డా॥ స్టీఫెన్ వార్డు (50) చక్కని చిత్రకారుడు. పశ్చిమ లండన్‌లోని ఆతని గృహంలో అందమైన అమ్మాయిలను ఇతరులకు తార్కుతాడనిదాని ద్వారా సంపాదిస్తాడని కిస్టినీ కీలర్, మాండీరిస్ డేవిస్, మరికొందరుఅమ్మాయిలు కేసు విచారణ సందర్భంగా గత మూడు దినాలుగా సాక్ష్యాల్లో ఆరోపించారు. నేటి విచారణలో ముఖ్యముగా డా॥ స్టీఫెన్ వార్డు గర్భవిచ్ఛిత్తులకు ఏర్పాట్లు చేయడము గురించిక్రిస్టీయన్ కీలర్‌కు మాజీ ప్యారిస్ వైట్ క్లబ్ నర్తకి మార్గరెట్ రికార్డోకు ప్రియులు చెల్లించిన ధనాన్ని గురించి సాగింది. స్టీఫెన్ వార్డు ఈ ఆరోపణలన్నింటినీ నిరాకరించాడు.

తార్పుకు వృత్తిమీద ఆతడుసంపాదించేదాన్నుఆరోపణతోపాటుమొత్తం 8 ఆరోపణలు స్టీఫెన్ వార్డుపై ఉన్నాయి. వాటిలో రెండారోపణలు ఉపసంహరించుకోబడ్డాయి.

కరీంనగర్ డి.ఆర్.ఓ

శ్రీ కె. గోపాలరావు నియామకం

హైద్రాబాదు, జులై 3

కరీంనగర్ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌గా శ్రీ కె. గోపాలరావును- డా॥ ఖూర్‌రాం జజోరియాకు బదులుగా- ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాధవ్ నిమించారు.

కరీంనగర్ డి.సి.సి. శ్రీ గోపాలరావు పేరును ఏకగ్రీవంగా ప్రతిపాదించినందున ఈమార్పుచేయబడింది.

అంతరిక్ష యాత్రికుల ఆహారం

మాస్కో జులై 3

1961 లో జరిగిన అంతరిక్ష యాత్రలు, భారరాహిత్య పరిస్థితిలో కూడా మనిషి మామూలునాటి ఆహారం తినగల్గుతానని ప్రువపర్చాయి.

మొట్టమొదటి సోవియట్ అంతరిక్ష యాత్రికులు, గెగారిన్ టిటోవ్ లు, గొట్టాలలో పెట్టిన ఆహారాన్ని మాత్రమే తిన్నారు. కాని, తరువాత, నికోలయేవ్, పొపోవిచ్‌కి ఇచ్చిన ఆహారం దాదాపు మామూలు ఆహారం వలెనే వుంది. వాళ్ళు దాన్ని మామూలుగానే నమలి తిన్నారు.

వైకోవస్కీకి ఇచ్చిన రోజువారీ ఆహారంలో ఈ దిగువ కేలరీస్ విలువలున్నాయి: మాంసకృత్తులు 105, కొవ్వు పదార్థాలు 78.5, పిండిపదార్థము 332.5, కేలరీలు 2,526. ఆహారంలో కట్‌లెట్‌లు, మాంసముపేపుడు, కైమా, తెల్లిలు, వారింజ, నిమ్మ, యాపిల్, కా

4వ సంయుక్త వారం!
శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీవారి
ఆప్తమిత్రులు

కమల్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మార్కండేయ- వజ్ర కల్.
సౌస్టీ థియేటర్ విడుదల.

20 వ వారం!
పుష్ప పిక్చర్స్ వారి:
తాజ్ మహల్
(ఈస్టుమన్ కలర్)
ప్రభాత్- హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
—విజయ రిలీజ్.

2వ వారము!
అదనముగా చేర్చబడిన వాటిలో
క్రొత్త ప్రింటు
కె. ఆసిఫ్ ఉత్తమ సాంఘిక చిత్రం
మొగలే ఆజం
తా: దిలీప్ కుమార్, మధుబాల,
పృథ్వీరాజ్.
అంజలి
(డీలక్స్ థియేటర్) సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.
స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.

14 వ వారం
అనుపమ ఫిలిమ్స్:
ఈడూజోడూ
(తెలుగు)
రాహత్- సికింద్రాబాద్
ఆటలు: 6-00, మరియు 9-30.
రేపటినుండి
అమర్- చిల్కలగూడ.
2 వ వారం:
వెంకటలక్ష్మి—ఖమ్మంటాకీస్
—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

8 వ సంయుక్త వారం
నృత్య, వినోదములకు ప్రేక్షకులు
సంతోషింపండి.
వాసు ఫిలిమ్స్ (మద్రాసు)
భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్,
మహమూద్, సుభాషిణి.
దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.
కాయల్- హైదరాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30.
మనోహర్- సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

శోభకృత్ సం॥ ఆషాఢ శు॥ త్రయోదశి రా 1-20 అనూరాధ ఉ 9-38 ప వ 3-19 మొ: 5-28 వరకు
(శాలివాహనశకము: 13-4-1885)
4-7-1968 గురువారము

"జలముఁ గదిసి యుండ జలము చే నార్ద్రంబు గాక యుండునట్టి కమలదళము భంగి నంతరాత్మ ప్రకృతిఁ బొంది యును దద్వికృతిఁ బొందకుండు వీతదోష."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
4 జూలై 1968
గురు వారము

పాకిస్తాన్ ప్రలాపాలు

—(o)—

పాకిస్తాన్ నియంతృత్వ ప్రభుత్వపు జాతీయ కార్యక్రమాలలో అన్నిటికంటె ప్రధానమైనది భారతదేశానికి వ్యతిరేకముగా దుష్ప్రచారము చేయడము; యీ దుష్ప్రచారములోని భాగాలే మనదేశానికి వ్యతిరేకముగా అబద్ధాలనుసృష్టించడము, కటుకథలను అల్లడము. మనదేశముమీద దుమ్మెత్తి పోయడానికి వినియోగించినంత సమయాన్ని పాకిస్తాన్ పాలకులు మరే యితర కార్యక్రమానికి గూడ ఉపయోగించరు. భారతదేశముమీద దుమ్మెత్తి పోయడానికి ఒక సమయము, సందర్భము అన్నది గూడ యేమీలేదు. ఏ సమయానైనా ఏ సందర్భమునైనా భారతదేశవ్యతిరేక ప్రచార వేదికగా తయారుచేయుటలో పాకిస్తాన్ పాలకులకు వెనుకముందులు లేవు. ఇందుకు నిదర్శనముగ అనేక సంఘటనలను ఉదహరించవచ్చును. కొద్దిరోజుల క్రిందట కరాచీ విశ్వవిద్యాలయములో జరిగిన ఒకవిందులో ప్రసంగించుచు పాకిస్తాన్ విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలి భుట్టో భారతదేశానికి సైనిక సహాయము చేయకూడదని పాశ్చాత్యరాజ్యాలనుబెదరించిన విషయము అందరికిని తెలిసినదే. భారతదేశానికి సైనిక సహాయము లభించినచో తమ దేశానికి ప్రమాదము యెక్కువ కాగలదనియు, తమ అభ్యంతరాన్ని పాశ్చాత్య రాజ్యాలు లెక్కచేయక పోయినచో పాకిస్తాన్ సైనిక సంధులనుండి నిష్క్రమించగలదనియు పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో బెదరించినాడు.

ఇదేవరుసలో మరొక సంఘటనగూడ కరాచీ విశ్వవిద్యాలయములోనే జరిగినది. ఇటీవల కరాచీ విశ్వవిద్యాలయములో పాకిస్తాన్-కెనడా సెమినార్‌ను ఒకదానిని ప్రారంభించుచు పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి దెహల్వి తనఉపన్యాసాన్ని పూర్తిగా భారతదేశాన్ని విమర్శించడానికే ఉపయోగించినాడు. ఈ కార్యదర్శి దెహల్వి భారత విద్వేషములో తన మంత్రిగారు భుట్టోకంటెరెండాకులు యెక్కువ చదివినవాడనని నిరూపించుకొనినాడు. ఫీల్డు మార్షల్ అయూబ్‌ఖాన్ నిరంకుశ పరిపాలనలో మంత్రులకు గాని, అధికారులకుగాని, శాసనసభ్యులకుగాని ప్రత్యేకమైన నిర్మాణాత్మక కృషి, కార్యక్రమము యేమియును లేదు; ప్రజానురంజకమైన పరిపాలన పాకిస్తాన్‌లో పగటి కలవంటిది. ప్రజావ్యతిరేక పరిపాలనలోనే పాకిస్తాన్ పాలకులు ప్రవీణులని చెప్పవలెను; యిటీవల నూర్లమంది బెలూచీలను కసాయిల వలె కోసివేసినట్లు ప్రతికలలో వార్తలు ప్రకటితమైనవి. ఇంత ఘోరము జరిగినా పాకిస్తాన్ 'ప్రజాస్వామికము'లో సంచలనమన్నదిలేదు. ఈ విషయాలన్నిటిని బట్టి ఒకే ఒక్క విషయము మనకు అవగతమగుచున్నది; ఎవరు భారతదేశాన్ని యెక్కువ దుయ్యబట్టితే (చిత్ర విచిత్రమైన రీతులలో!) వారే అక్కడ ఘనులు. అందుచేతనే "అతని కంటెఘనుడు ఆచంటమల్లన్న" వలె విదేశాంగశాఖ కార్యదర్శి దెహల్వి మాట్లాడినాడు; దెహల్వీ బుర్రకు తట్టిన విషయాలు పాపము భుట్టోకు తట్టలేదు.

పాశ్చాత్యరాజ్యాలు యెంత భారీ సైనిక, ఆయుధ సహాయముచేసినా భారతదేశము కమ్యూనిస్టు చైనాను యెదిరించి నిలువలేదట; కమ్యూనిస్టు చైనాను భారతదేశము ఓడించలేదట; అందువలన శక్తిలేని భారతదేశానికిసైనికసహాయము చేయడముకంటె యేదో ఒక విధముగ (బహుశః పాకిస్తాన్ నియంతల పలుకుబడిని వినియోగించి కాబోలు!) కమ్యూనిస్టు చైనాతో శాంతిసంధి కుదుర్చడము మంచిదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి దెహల్వి అయాచితముగసలహాలను ఇచ్చినారు. అక్కడితోనే దెహల్వి నోటి దురుసు తీరలేదు. భారతదేశము ఒకవైపున తటస్థ, స్వతంత్రదేశముగ నటించుచు మరొకవైపున పాశ్చాత్య రాజ్యాల కూటమిలోనికి జొరబడుచున్నదని మన "అవకాశవాదము"ను గురించి గూడా ఆయన వ్యాఖ్యానాలు చేసినాడు. పాశ్చాత్య రాజ్యాల సైనికసంధులలో కమ్యూనిస్టు ప్రాబల్యాన్ని అరికట్టడానికి ప్రవేశించిన పాకిస్తాన్ కమ్యూనిస్టుచైనాతోనే సరసల్లాపాలు చేయడము, రహస్యఒడంబడికలు కుదుర్చుకొనడము యెంతవరకు సమంజసమో మనకు తెలియదు. ఈ విషయాలన్నిటిని మరుగుపరచడానికి క్షణక్షణము భారతదేశము మీద దాడిచేయడము పాకిస్తాన్‌కు అలవాటై పోయినది. కాని ప్రపంచానికి పాకిస్తాన్ సత్య స్వరూపమును గురించి ప్రత్యేకముగ చెప్పవలసిన అవసరములేదు.

—....

నాణ్యతనుబట్టి చెరకు ధర నిర్ణయం

ఈ సంవత్సరం పంటకాలంనుండి అమలు

కాన్పూరు, జులై 3

చెరకు నాణ్యతనుబట్టి ధరను నిర్ణయించే క్రమీముదక్షిణాదిన ఆరు ఫ్యాక్టరీలచే వ్యక్తిగత ఉత్పత్తిదారుల ప్రాతిపదికపైనను దేశపు ఇతర భాగాలలో మరో ముప్పది ఫ్యాక్టరీలచే మాండలిక ప్రాతిపదికపైనను అమలు పరచుటకు నిర్ణయం తీసుకోబడింది.

జాతీయ చక్కెర ఇన్‌స్టిట్యూట్ అధ్వర్యంలో జరిగిన అఖిలభారత గోష్ఠిలో నాణ్యతనుబట్టి చెరకుధరను నిర్ణయించడంలోగల సాధకబాధకాలు నిర్విచబడినవి.

—....

సలుగురు సోవియట్ గూఢచారుల అరెస్టు

వాషింగ్‌టన్, జులై 3

సోవియట్ యూనియన్‌కు గూఢచారులుగా పనిచేస్తున్నారన్న ఆరోపణపై న్యూయార్కులోని ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ నల్గురిని అరెస్టు చేసింది.

ఉస్మానియా బి.ఇ., డిప్.ఓ.ఎల్. బి.ఓ.ఎల్. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జులై 3

1968 మార్చినెలలో జరిగిన బి ఇ. 4/4సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, మైనింగ్, టెలికమ్యూనికేషన్ పరీక్షా ఫలితాలు:

కృతార్థులైన అభ్యర్థుల జాబితా.

బి. ఇ. 4/4 (సివిల్)

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనవారు:

2202 విజయకుమార్ దేశ్‌పాండే.

2195 ప్రేమ్‌చంద్ టి. పా.

రోల్ నెంబర్లు: 2190 2199 2178 2200 2196 2179 2174 2177.

ద్వితీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 2163 64 66 67 69 71 72 75 76 80 82 83 84 85 86 87 89 91 94 97 68 2201 4.

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఆయా సబ్జెక్టులలో తప్ప, మిగతా విషయాలలో ప్యాసయ్యారు.

రోల్ నెంబర్లు: 2165 ఇరిగేషన్ వాటర్ పవర్, డాక్సు, హార్బర్సు 2.

2168 ఫ్లూయిడ్ మెకానిక్సు, హైడ్రాలిక్సు, మెషనరీ.

2170 జియోడెసీ.

2181 జియోడెసీ.

2188 జియోడెసీ.

బి. ఇ. 4/4 (మెకానికల్)

మెరట్ ప్రకారం ప్రథమ శ్రేణి 'హానర్స్' ఉత్తీర్ణులైనవారు.

నెంబర్లు: 2257 వలేరియన్ జోసెఫ్ డి సోజా.

2230 జి. నారాయణరెడ్డి.

2247 పి. కె. వేను వినోద్.

2238 మహమ్మదు అబ్దుల్ మతీన్ చిడా.

2248 రమేష్ ప్రసాదు.

మెరిటు ప్రకారం ప్రథమ శ్రేణిలో ప్యాసైనవారు.

2219 ఎ. కె. సుబ్రమణ్యన్.

2229 కె. కృష్ణమూర్తి.

రోలు నెంబర్లు: 2240 2255 2224 2227 2256 2222 2220 2234 2233 2244 2245 2246 2243 2242 2228 2225 2259 2254 2215 2218 2217 2210 2236.

బి. ఇ. 4/4 (మెకానికల్)

ద్వితీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 2207 8 11 12 16 21 23 31 32 37 39 49 58 60.

దిగువ పేర్కొనబడిన సబ్జెక్టులలో తప్ప, మిగతావాటిలో ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు.

రోలు నెంబర్లు: 2209 ఎలక్ట్రిక్ ఎనర్జీ.

2213 థీరీ ఆఫ్ మెషిన్స్ 2.

2214 థీరీ ఆఫ్ మెకానిక్సు 2.

2226 థీరీ ఆఫ్ మెకానిక్సు 2.

2235 ఇంజనీరింగ్, ఎకనామిక్సు.

2251 ఎలక్ట్రిక్, ఎనర్జీ.

2252 ఎలక్ట్రిక్, ఎనర్జీ.

2253 ఇంజనీరింగ్, ఎకనామిక్సు.

2205 నెంబరుగల అభ్యర్థి ఫలితము తర్వాత ప్రకటించబడుతుంది.

బి. ఇ. 4/4 (ఎలక్ట్రికల్)

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి (హానర్సు) లో ప్యాసైనవారు:

రూల్ నెంబరు: 2295 శరద్ కుమార్ పాటక్.

2283 గోవిందరావు.

మెరిటు ప్రకారం ప్రథమ శ్రేణి:

రూలు నెంబరు 2296 ఎస్. జయరామ్.

2292 పి. శ్రీనివాసరెడ్డి.

రూల్ నెంబర్లు: 2293 2275 2290 2286 2299 2262 2294 2303 2297 2281 2279 2288 2289.

ద్వితీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 2264 65 67 68 69 70 72 76 77 78 80 82 84 85 87 91 2301 2 4 5 6 7.

దిగువ పేర్కొనబడిన సబ్జెక్టులో తప్ప, మిగతావాటిలో ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ప్యాసైనారు:

రూల్ నెం. 2261 ఎలక్ట్రిక్ మెషనరీ మరియు డిజైన్ 3.

2263 ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్సు.

2271 ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్సు.

2273 ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్సు.

2274 ఎలక్ట్రిక్ మెషనరీ మరియు డిజైన్ 3.

2300 ఎలక్ట్రిక్ పవర్ 1.

బి. ఇ. 4/4 (టెలి-కం)

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి (హానర్సు)లో ప్యాసయినారు,

2313 చంద్రమోహన్ వర్మ

2312 అరంధతి భద్రినాథ్

రూల్ నంబరు 2315 గల వి. శ్రీనారాయన్ ప్రథమశ్రేణిలో ప్యాసయినారు.

రూల్ నెంబరు 2308 ద్వితీయ శ్రేణిలో ప్యాసయినారు.

రూల్ నెంబరు 2310 గల అభ్యర్థి "ఎలక్ట్రికు ఎనర్జీ" లో తప్ప మిగతా అన్ని సబ్జెక్టులలో ప్యాసయినారు.

బి. ఇ. 4/4 (మైనింగ్)

మెరిట్ వారిగా ప్రథమ శ్రేణిలో ప్యాసయినవారు.

2319 గంగాధర్ వనమ్

2316 డి. రాధాకృష్ణరావు

2320 యం. కె. బెంజమిన్.

నెం. 2317 2318 ద్వితీయ శ్రేణిలో ప్యాసయినారు.

లోగడ ప్రకటింపబడని బి. ఇ. 3/4 పరీక్షకు హాజరైన కొందరి ఫలితాలు.

బి. ఇ. 3/4 (సివిల్)

1840 పరీక్ష పూర్తిచేశారు.

1859 ప్రమోట్ చేయబడ్డాడు.

బి. ఇ. 3/4 (మెకా)

1879 ప్రమోట్ చేయబడ్డాడు.

బి. ఇ. 3/4 (ఎలక్)

2111 పరీక్ష పూర్తి చేశారు.

2079 ప్రమోట్ చేయబడ్డాడు.

2125 ప్రమోట్ చేయబడ్డాడు.

డిప్. ఓ. ఎల్. అండ్ బి. ఓ. ఎల్. ఎన్‌ట్రెన్స్

ఎన్‌ట్రెన్స్ పరీక్ష

క్రింది వారు కృతార్థులైనారు.

సంస్కృతం

నెం: 2 4 6 8 11 16 19 20 23 24 25 27 28.

తెలుగు

నెం: 31 33 34 35 36 37 39 40 44 45 46 47 48 49 51 52 53 54 55 56 57 59 62 63 65 72 74.

హిందీ

నెం: 78 81 83 84 85 90 91 94 95.

ఉర్దూ

నెం: 97 100 101 103 105 106 109 110 111 112 115 116 117 119 123 125 127 130 132 133 136 137 138 139 140 141 142.

అరబిక్

నెం: 144 145 146 147 148 149 150 151 153 155 156 157 158 159 160 161.

మరాఠీ

నెం: 162 165 166 167 168 169.

డిప్. ఓ. ఎల్. పరీక్ష

సంస్కృతం

రెండవ డివిజన్

నెం: 6 7 8.

నెం. 1 తృతీయ డివిజన్ లో ప్యాసైనాడు.

క్రింది వారు పరీక్ష పూర్తి చేశారు.

నెం. 9 10 11 12 15.

నెం. 5 గ్రూపు 2, 3 లలో ప్యాసయినాడు.

తెలుగు

రెండవ డివిజన్

నెం. 17 19 20 24 25 26 27 28 30 43 46 48 49 54 66 79 82 84 86 91 92 93 94 96 100 113.

మూడవ డివిజన్

నెం. 31 35 44 45 50 51 52 53 62 64 65 67 69 72 74 75 77 80 89 97 101 111 115 117 118 273.

క్రింది వారు పరీక్ష పూర్తి చేశారు.

నెం. 36 56 73.

క్రింది నెంబర్ల వారు ఆయా గ్రూపులలో కృతార్థులయ్యారు.

నెం:	గ్రూపులు
22	2 మరియు 3
47	2 మరియు 3
60	2
63	1 మరియు 2
76	2 మరియు 3
87	2 మరియు 3
121	1 మరియు 3

హిందీ

మొదటి డివిజన్- మెరిట్ వారీగా

నెం. 129 బ్రిజ్ లాల్ నరానియా.

16 బి. వెంకటేశ్.

127 ప్రేమ్ సింగ్ జాధవ్.

రెండవ డివిజన్

122 128 130 140 141 142 143 144 146 147 148 152 158 162 167 169 170 171 172 173 177.

మూడవ డివిజన్

125 126 138 157 159 168 175 176.

క్రింది వారు పరీక్ష పూర్తి చేశారు.

131 133 135 137.

136 మరియు 165 నెంబర్ల వారు 2 మరియు 3 గ్రూపులలో కృతార్థులయ్యారు.

ఉర్దూ

మొదటి డివిజన్

నెం. 236 హబీబ్ మహమ్మద్

రెండవ డివిజన్

181 82 83 86 91 92 201 2 3 4 7 8 10 12 13 16 19 21 23 25 29 34 35 41.

మూడవ డివిజన్

188 94 99 200 6 26 28 37 39 44.

నెం. 195 2 మరియు 3 గ్రూపులలో కృతార్థుడైనాడు.

నెం. 233 3 వ గ్రూపులో కృతార్థుడైనాడు.

అరబిక్

మొదటి డివిజన్

నెం. 251 సయ్యద్ మొహమ్మద్ ఆలీ.

రెండవ డివిజన్

నెం. 245 47 49 50 53 54 62.

(చివరి పేజీ చూడుడు)

"భూలోక నందనం"

హాంబర్గు, జూలై 3

1968 అంతర్జాతీయ ఉద్యానవన పరికరాల ప్రదర్శన ఉద్యానవన హోమ్‌బర్గు నగరంలో ప్రారంభమయిందన్న విషయం పాఠకులకు విదితమే. ఈ ప్రదర్శనను తిలకించటానికి సుమారు కోటిమంది వరకూ దేశ దేశాలనుండి వస్తారని భావించబడుతున్నది.

అరవై అడుగుల ఎత్తు పెరిగిన ఐదు వందల వృక్షాలు, పదివేల తీగెలు, గుబురులు, ఇరవై ఐదు వేల నీటి మొక్కలు, ఆరు లక్షల తదితర మొక్కలు భూలోక నందనంలోని కొన్ని విశేషాలుమాత్రమే. (యు.పి.ఎస్)—

స్టీమర్ నదిలో మునిగి 213 మంది మృతి

దక్షిణ బర్మాలో జరిగిన దుస్సంఘటన

రంగూన్, జులై 3

సాల్వీన్ నదిలో మోర్మెయిన్, పాన్‌ల మధ్య తుఫానులో చిక్కిన డబుల్ డెకర్ స్టీమరు మునిగిపోగా 213 మంది చనిపోయారు. ఈ స్టీమర్ నుండి నూర్గురు రక్షింపబడినారట.

బ్రిటిష్ గయానాలో భారతీయులపై విద్వేష ప్రజ్వలన

ఆస్తిపాస్తుల దోపిడి, దౌర్జన్య చర్యలు

జార్జిటౌన్, జులై 3

దోపిడిదారులు ముఖ్యంగా పిన్న వయస్కులైన వారినుండి భారతీయుల వ్యాపార సంస్థలను, కార్యాలయాలను రక్షించడానికి బ్రిటిష్ సైనికులు ఇచ్చట వీధులలో కాపలాకాస్తున్నారు. ఈ దోపిడి చర్యలలో 200 మందిభారతీయులు హింసింపబడినారు. వీరి ఆస్తిపాస్తులు దోచబడినవి. దెబ్బలుతిన్న వారిలో పదకొండుమంది పరిస్థితి తీవ్రంగా ఉన్నది.

బుక్సుటన్ అను గ్రామంలో ఏడుగురు భారతీయులను నీగ్రోలు కొట్టారు ఈ సందర్భంగా ఐదుగురు అరెస్టు చేయబడినారు. ఇక్కడి భారతీయుల సినిమా ముందు మూగిన జనసమూహాన్ని చెదరగొట్టుటకు పోలీసులు కాష్పవాయువును ప్రయోగించారు. జార్జిటౌన్ ప్రజలు భారతీయుల ఆవాసాలపై దాడిచేయుటకు వెళ్ళకుండా నిరోధించుటకు పోలీసులకు ఉత్తర్వులు ఇవ్వబడినవి.

—

2 కోట్ల పెట్టుబడికై కంపెనీలకు అనుమతి

న్యూఢిల్లీ, జులై 3

సుమారు రెండుకోట్ల పది లక్షల రూపాయలు పెట్టుబడి సమకూర్చుకోడానికిగాను భారత ప్రభుత్వం అయిదు కంపెనీలకు అనుమతి మంజూరుచేసింది.

ఆ కంపెనీల పేర్లు ఇవి:

1. సాండ్ జ్వైరాడ్ యూనియన్, (ఇండియా) ప్రయివేటు లిమిటెడ్, ఢిల్లీ, 2. హిందూస్తాన్ యంత్ర పరికరాల కర్మాగారం (బెంగుళూరు; 3. ఎవరెస్టు సైకిల్సు లిమిటెడ్ (గౌహతి) 4. రైఫోడ్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్ మద్రాసు; 5. కమర్షియల్ ప్రింటింగ్ ప్రెస్ (బొంబాయి) వీటిలో మొదటి కంపెనీ నిరుడు రిరుడు రిజిస్టరు అయ్యింది. ఈ కంపెనీ పశ్చిమ జర్మనీకి చెందిన జ్వైరాడ్ సంస్థ సహకారంతో ఆటోసైకిళ్ళు, మోపెడ్లు తత్సంబంధమైన ఇతర సామగ్రిలు తయారు చేస్తుంది. రూ. 20 లక్షలు పెట్టుబడి సమకూర్చుకోడానికి ఈ కంపెనీకి అనుమతి ఇవ్వబడింది.

బెంగుళూరులోని హిందుస్థాన్ యంత్రపరికరాల సంస్థ భారతప్రభుత్వ ఆధ్వర్యం క్రింద నిర్వహించబడుతున్న సంస్థ. అదనముగా ఒకకోటి 44 లక్షల రూపాయల పెట్టుబడి సమకూర్చుకొనేందుకు ఈ కంపెనీకి అనుమతిచ్చారు.

మద్రాసులోని రైఫోడ్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్ సంస్థకు మరో రూ. 20 లక్షల పెట్టుబడి సమకూర్చుకోడానికి అనుమతి మంజూరు చేయబడింది. ఈసంస్థకు సాంకేతిక సహాయం అందజేస్తున్న అమెరికా వ్యాపార సంస్థకు రూ. 9 లక్షలకు మించకుండా వాటాలు విక్రయించబడతాయి. ఈ అదనపు పెట్టుబడిని కృత్రిమ రెసీన్ల తయారికి వినియోగిస్తారు.

.....

హిందీ అకాడమీ నూతన కార్యవర్గం

హైదరాబాదు, జులై 3

గత నెల 30న జరిగిన హిందీ అకాడమీ సర్వ సభ్య సమావేశంలో అకాడమీ నూతన కార్యవర్గానికి యీ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షుడు ఉపాధ్యక్షులు పండిత నరేంద్ర జీ, ప్రొఫెసరు బి. ఎస్. చతుర్వేది, కోశాధికారి పండిత మధుసూదన్ చతుర్వేది, ప్రధాన సంయుక్త కార్యదర్శులు డా॥ సి. పి. శాస్త్రి శ్రీ రాం విలాస్ మొదానీ.

లేఖావళి

హౌసింగ్‌బోర్డు వారు అలాట్ చేస్తున్న ఇండ్లు

ఆర్యా!

రాను రాను మన ప్రభుత్వోద్యోగులలో, ప్రభుత్వముపట్లా, చట్టాలపట్లా, నిర్లక్ష్యము ప్రబలిపోతున్న ఛాయలు కనిపిస్తున్నాయి. అవినీతి, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం మితిమీరిపోతున్నవి. వీటిని అరికట్టే నాథుడే కనిపించడములేదు. సచివాలయములోనూ, ఇతర ప్రభుత్వ ఆఫీసుల్లోనూ జరిగే అన్యాయాలు, అలస్యాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. న్యాయము జరుగుతుందన్న ఆశదిగనాసిల్లి పోతున్నది.

ఇందుకు ఆధారముగా ఈమధ్యనే జరిగిన ఒక సంఘటనను తమకు వ్రాస్తున్నాను. నామిత్రులొకరికి హౌసింగు బోర్డు ఆఫీసువారు అద్దె కొనుగోలు పద్ధతిమీద ఒక ఇంటిని ఇచ్చినారు. అదే గృహమునుఅతకుముందెప్పుడో ఒక ఉద్యోగస్తునికి అద్దెకు ఉండుటకై అద్దె ఇండ్లను కేటాయించు ప్రభుత్వ శాఖవారు ఇచ్చి యున్నారట. ఆ ఆఫీసరు కొంత కాలమునకు, హైద్రాబాదునుండి వెళ్ళిపోయినాడు. పోనూ పోనూ ఆ ఇంటిలో తన బంధువులనో స్నేహితులనో ఉంచి పోయినాడు. వారుకూడా ప్రభుత్వోద్యోగులే! నా మిత్రుడు వెళ్ళి విచారించగా తేలిన విషయమిది. హౌసింగ్‌బోర్డు వారు ఇంతవరకు ఇంటిని నా స్నేహితునకివ్వలేదు. వారిని అడిగితే మా చేతులలో ఏమీలేదనీ ఉద్యోగులు అద్దెకుండుటకై ఇళ్ళు ఇచ్చే దఫ్తరుకు వెళ్ళవలసిందనీ అంటున్నారు. ఆదఫ్తరుకు వెళ్ళి అడిగితే చెప్పేనాథుడే లేడట. అసలు ఉద్యోగస్తుడు హైదరాబాదు విడిచి చాలా సంవత్సరములైనదని నా స్నేహితుడు ఎంతగా మొరపెట్టుకొన్నప్పటికీ అక్కడివారు ఇదిగో అదిగో అని నాన్చుడు సమాధానము చెపుతున్నారు. అవతలివారు ప్రభుత్వ ఉద్యోగస్తులే గనుక ఈ ఆఫీసులోని ఉద్యోగస్తులకు చెప్పి నా స్నేహితుని మహాజర్లు పైకిరాకుండా బుట్టదాఖలా చేస్తున్నారు.

ఈ విధముగా ఉద్యోగులు తమలో తాము కూడబలుకుకొని సామాన్య ప్రజలను ముప్పతిప్పలుపెట్టుచున్నారు. వీరి మొర ఆలకించువారెవరు? ఇటువంటి సంఘటనలు వెలుగులోనికి రాకుండా ఇంకా ఎన్ని ఉన్నాయో ఆ పరమేశ్వరునికే తెలియాలి. విశృంఖలంగా సాగిపోతున్న ఈ అన్యాయాలను అరికట్టవలసిందిగా నేను ప్రభుత్వమువారిని తమ పత్రిక ద్వారా కోరుచున్నాను.

సూర్యాపేట 2-7-68 | ఇట్లు బి. రాజగోపాల్ రెడ్డి

—....

విద్యాశాఖకు విజ్ఞప్తి

ఆర్యా!

విద్యా ప్రమాణాలు పడిపోతున్నవంటున్నారు. ఈ సంవత్సరం బహుళార్థ సాధక పాఠశాలల్లో 12 వ తరగతికి రాష్ట్రంలో సగటున 60 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇందులో పాఠశాల రికార్డు మార్కులు 25 శాతం వుంటున్నవి. బహుశా ఈ రికార్డులు లేకుంటే ఫలితం 25 శాతంకూడా అసమానాస్పదమే.

అనేక పాఠశాలల్లో రికార్డుమార్కులు 25కు 22 వరకూ, లెక్కల్లో 25కు 25 వేయటంకద్దు. దీనికి అభ్యంతరం లేదుగాని, 25కు 15 వచ్చిన విద్యార్థికి ప్రభుత్వ పరీక్షల్లో కొంచెం యించుమించుగా అదే శాతం రావాలి గదా! అలా వచ్చాయా? పాఠశాల రికార్డులలో ప్యాసై, ప్రభుత్వ పరీక్షల్లోతప్పి కూడా, మొత్తంమీద ప్యాసైనవారు లేరా? అది ఏ ప్రమాణాన్ననుసరించి జరుగుతున్నది? రికార్డు మార్కులు, ప్రభుత్వ పరీక్షల్లో మార్కులు పోల్చి చూశారా? తారతమ్యాలు విపరీతంగా వున్నచోట ఏంతేశారు? మార్కులు యిష్టమొచ్చిన రితిగా వెయ్యవద్దని డి.పి.ఐ. సర్క్యులర్ వున్నది. దానిని ఉల్లంఘించిన సందర్భాలలో చర్యతీసుకున్నారా? విద్యాశాఖ ఈవిషయాలపై విచారణ జరపాలి.

ఈ అరిష్టాలన్నీ అస్తవ్యస్థపెత్తనం అధ్యాపకులకు ఇవ్వటంవలననే జరుగుతున్నది. పాఠశాలకు ప్రతిష్ఠ రావాలని మార్కులు ఎక్కువ వేస్తున్నారు. వెయ్యనిచోట తక్కువ ఫలితాలువస్తే సర్టిఫికేటులుఅడుగుతున్నారు. అంటే వాస్తవ మార్కులకు విలువలేదన్న మాట.

అసలు విద్యార్థి శక్తియుక్తుల్ని నిర్ణయించే అధికారం, అవకాశం అధ్యాపకునకే వుండిగాని పరాయి వారికి కాదు. కనుక సంపూర్ణనిర్ణయం అధ్యాపకునకే వదలెయ్యాలి. ఆస్థాయి అందుకోలేదనుకుంటే విద్యాశాఖవారే పూర్తిగా పరీక్షలు నిర్వహించాలిగాని ఈ ఆది మధ్యాంత శూన్యావస్థను అధ్యాపకులకు తప్పించాలి.

ఎందుకనగా ఈ రికార్డు మార్కుల వలన అధ్యాపకులు తమ చిత్తశుద్ధిని నిజాయితీని చంపుకొని వ్యవహరించాల్సివస్తున్నది. అలా చెయ్యకపోతే స్థానికంగా ఒత్తిడి జరుగుతుంది. నేటి యీ విధానంవల్ల ఉత్తీర్ణులయ్యే విద్యార్థులంతా దేశానికి సరైన తీరుతెన్నులు చూపలేరు. కనుక ఈవిధానంమారాలి.

ఇకముందైనా ఈ విధానంలో లోపాల్ని సవరించాలి. విద్యాశాఖవారు తక్షణమే యింతవరకూ జరిగిన "రికార్డు" మార్కుల వ్యవహారం పరిశీలించాలి.

ఇట్లు
ఎన్. శూలపాణి
హైద్రాబాదు.

శంకరంపేట జిల్లాపరిషత్తు హైస్కూలు స్థితి

ఆర్యా!

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకరంపేట (మెదక్ జిల్లా)స్థితిచూస్తుంటే, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆందోళన, అసంతృప్తికలుగుచున్నది. ఇక్కడి ప్రధానోపాధ్యాయులకు విద్యాభివృద్ధిగురించి మరియు స్కూల్ నిర్వహణ గురించి పూర్తి అనుభవంలేదు. విద్యార్థులకు విద్యాబోధన వ్యవస్థ యేతీరు రూపొందించాలో తెలియదు. తోటి పంతుళ్లకు సానుభూతి చూపక వారిపై రూలింగు చేయడం వీరి పద్ధతి.

విద్యార్థులయెడ కఠినంగా ప్రవర్తించుటతో ప్రతి సంవత్సరం సమ్మెలు జరుగుచున్నవి. మాస పరీక్షలలో పిల్లలకు పదిమార్కులలో సున్న. ఒకటి రెండు మార్కులు ఇవ్వడం మరియు ఈ ఫలితాలను కలిపి సంవత్సర పరీక్షలలో అధిక సంఖ్యలో పిల్లలను ఫేల్ చేయడం జరుగుచున్నది.

రెండు మూడు సంవత్సరముల తర్వాత కూడ పిల్లలు ఒక క్లాసులో ప్యాసుకానందున బడికి స్వస్తి చెబుచున్నారు. వారి భవిష్యత్తు నాశనమైపోతుంది. వారి తల్లిదండ్రులు చాలా ఆందోళన పడుచున్నారు.

చదువులో వెనుకబడియున్న విద్యార్థులకు స్పెషల్ క్లాసులు పెట్టడం జరుగుట లేదు. పేరంట్సు మీటింగులు యేర్పాటుచేయడంలేదు. సకాలములో పాఠములు పూర్తికావడంలేదు. పిల్లల హోంవర్కు రికార్డులపై మరియు కొన్ని ప్రోగ్రెసు కార్డులపై వీరి సంతకములే లేవు. వీరికాలంలో ఇంతవరకు విద్యాసంఘానికి క్రొత్త ఎన్నికలు కాలేదు. పాత సంఘం నామమాత్రముకే యున్నది. ఇంత కఠినమైన ఫలితాలు తీసినా హెచ్. ఎస్. సి. బోర్డు పరీక్షలలో ప్యాసైన విద్యార్థులసంఖ్య చాలా స్వల్పం.

ఒకవైపు ప్రభుత్వం విద్యాస్థాయిని ప్రణాళికలద్వారా దేశమంతటా పెంపొందించాలంటే మా గ్రామం హెచ్. ఎం. పిల్లలకు విద్యప్రాప్తి కాకుండా చేయుచున్నారు. వీరికి టి.సి.ల పై రూలింగు చేయడం వీరవిద్యార్థుల నుండి ల

వాణిజ్య వాసపారాలు

మెసర్స్ కల్లసూర్యనారాయణ ఉస్మాన్ [illegible] నం. 41412 (42282)

హైదరాబాద్, జులై [illegible]

(స్థానిక ధరలు)

(స్థానిక అంగడి 100 కిలోగ్రాములు)

పాలాకులబియ్యం	52-00 55-00
గుజ్జులు	61-00 62-00
19 నెంబర్లు	52-00 58-00
దొడ్డుబియ్యం	49-00 50-00
బసంతి	49-00 51-00
నానకరాములు	57-00 62-00
లంగారుతీగెలు	
గొట్టబియ్యం	49-00
కొత్తసాలర్లు	64-00 75-00
పాతసాలర్లు	68-00 77-00
కుసుమబియ్యం	
పచ్చన్నలు	84-00 95-00
చప్టిజొన్నలు	30-00 37-00
తెల్లజొన్నలు	41-00 49-00
పసుపు	140-00 148-00
కందులుపెద్దవి	60-00 66-50
కందులుచిన్నవి	57-00 61-00
అనుములు	65-00 75-00
సెనగలు	44-00 48-00
పెసలు	40-00 45-00
ఉలవలు	30-50 31-00
తెల్లం	95-00 110-00
మిరపకాయలు	220-00 295-00
చింతపండు	45-00 60-00

